విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 27, అక్టోబర్ 2023

29న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్

విశాలాంధ్ర - అనంతపురం : ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను ప్రదానం చేయడం ద్వారా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులనుప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా వైభవంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈసంవత్సరం మరింత ఘనంగా నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023 వెండితెర,బుల్లితెర తారల తళుకులుతోఅత్యంత వైభవంగా సాగిన కుటుంబంఅవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 29 సాయంత్రం 6గంటలకు ప్రారంభం కానుందన్నారు. అంగరంగ వైభవంగా సాగిన కార్యక్రమా నికి ఎనర్జిటిక్ యాంకర్స్రవి-శ్యామల వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన కార్యక్రమంలో జీ తెలుగు కుటుంబ సభ్యులతో పాటు నేచురల్స్టార్ నాని,రామ్ గోపాల్ వర్మ,సంయుక్తా మీనన్,రేణు దేశాయ్,అనిల్ రావిపూడి, తరుణ్ భాస్కర్,అనంత్ శ్రీరామ్, సుమ-రాజీవ్ కనకాల, రఘు బాబు, పాయల్ రాజ్పుత్,కావ్య కల్యాణ్ రామ్,అనసూయ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

బీకెఎస్‌ను కరువు మండలాలుగా ప్రకటించాలి : సీపీఐ

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం: మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి వ్యవసాయ కార్మిక సంఘం సింగన మలనియోజకవర్గ కార్యదర్శులు మల్లెల శ్రీనివాసులు డిమాండ చేశారు. గురువారం బుక్కరాయసముద్రం సచివాలయం కార్యదర్శికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది అతివృష్టి కారణంగా తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని డౌన్ టు ఎర్త్ అనే సంస్థ విశ్లేషణ చేసిందని చెప్పారు. కరువు నుండి పేదలు, వ్యవసాయ కూలీలు, రైతులను విముక్తిచేసి వలస కూలీలను ఆపాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోక పోవడం బాధాకర మన్నారు. కార్యక్రమాలలో ఏపీ వ్య.కా.సం మండల అధ్యక్ష, కార్య దర్శులు గంగన్న, తిరుపతయ్య, సిపిఐ మండల కార్యదర్శి మరిస్వామి, వ్యవసాయకర్మ సంఘం నాయకులు మధు పాల్గొన్నారు.

ఈనెల 29 నుండి గ్రామసభలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఈనెల 29 నుండి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు బొమ్మనహాళ్ వ్యవసాయ అధికారి సాయికుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. బొమ్మనహాళ్ మండలంలో 28767 ఎకరాల భూమిని ఖరీఫ్ సీజన్లో సాగు అయినట్టు పంట నమోదు ఉందని అన్నారు. 8826 మంది రైతులు పంట నమోదు చేయించుకున్నట్లు ఏవో తెలిపారు. జాబితాను ఆయా రైతు భరోసా కేంద్రాలలో 29వ తేదీన పొందుపరుస్తున్నట్లు తెలిపారు. రైతులు పేర్లు మార్పులు ఏమైనా ఉంటే జాబితాలో చూసుకుంటే గ్రామ సభలో కూడా నిర్వహిస్తామని చేర్పులు మార్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు.

రేపు టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర- అనంతపురం: అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం లో రేపు జరగనున్న విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి గురువారం కోరారు. నగరంలో తపోవనంలో ఉన్న పద్మశాలి ఫంక్షన్ హాల్ లో శనివారం ఉదయం 10 గంటలకు జరిగే విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ నుంచి శిక్షకులు హాజరై అవగాహన కల్పిస్తారన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంశాలను వచ్చే నెల ఒకటి నుంచి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ఎప్పటికప్పుడు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తూ, కొత్త ఓటర్ నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘం కార్యవర్గం, తెలుగు మహిళలు, తెలుగు నాడు విద్యార్థి సంఘం, తెలుగు యువత పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.
ఏపీ మోడల్ స్కూల్‌ను ముందంజలో నిలపాలి

కురుబల ఆరాధ్యదైవం భక్త కనకదాసు విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర- రామగిరి: కురుబల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు విగ్రహాన్ని రామగిరి మండలం గరీమేకపల్లి గ్రామంలో గురువారం ప్రతిష్ఠించారు. దివంగత మాజీ మంత్రి యస్. రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ సవితమ్మ అందజేశారు. కనకదాసు విగ్రహ ప్రతిష్ఠ లో పాల్గొన్న ఆమె గ్రామంలో జ్యోతులు మోశారు. గ్రామంలోని కురుబ కులస్తులు, సవితమ్మ మాట్లాడుతూ కులస్తులు అందరూ ఐక మత్యంతో ఉంటూ విద్య, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఐకమత్యంగా ఉన్నప్పుడే మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుబ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు జరిగాయి. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా "ప్రొటెక్షన్ అఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఫ్రొం సెక్సువల్ అబ్యూస్ సోషల్ రోల్ "అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పోలీసు సిబ్బందికి "రోల్ అఫ్ టెక్నాలజీ ఇన్ ప్రెవెన్షన్ అఫ్ సోషల్ మీడియా అబ్యూస్ అండ్ సైబర్ ఫ్రాడ్స్ "అంశంపై పోటీలు నిర్వహించారు.

కరువు రైతులను ఆదుకోవాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: తీవ్రవర్ష భావ పరిస్థితులు వల్ల ఖరీఫ్ రబీ సీజన్లో రైతులు సాగుచేసిన పంటలు ఎండి పోయాయని పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కరువు తీవ్రతను అంచనా వేసి రైతులను అన్నివిధాలా ఆదుకోవాలని ఉరవకొండ ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం షేక్షాన్ పల్లి, లతవరం గ్రామాల్లో ఎండిపోయిన కంది, వప్పు శనగ తదితర పంటలను పరిశీలించి రైతులు ఎదుర్కొంట్నటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ రంగం అత్యంత దయనీయమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏపీ మోడల్ స్కూల్‌ను ముందంజలో నిలపాలి

పాఠశాల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం

పనితీరు మెరుగుపరచుకోవాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశం

విశాలాంధ్ర-శెట్టూరు: పదవ తరగతి పరీక్షలు ఏపీ మోడల్ స్కూల్‌ను జిల్లాలో ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఎం గౌతమి విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఏపీ మోడల్ స్కూల్ ని జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు పనిచేయడం లేదని విద్యార్థులు తెలుపగా పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు ద్వారా 45 లక్షల రూపాయలు శాంక్షన్ అయింది. కనీసం పాఠశాలలో ఫ్యాన్ లు పని చేయకపోవడం ఏంటి అని పాఠశాల ప్రిన్సిపాల్ పై అసహనం వ్యక్తం చేసింది. ఇంత డబ్బు ఖర్చు పెట్టి పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుంటే కనీసం వాటిని చూసుకునే బాధ్యత మీకు లేదంటూ హెచ్చరించారు. గురువారం సాయంత్రంలోగా ఫ్యాను లైట్లు రిపేరు పూర్తిచేయాలని విద్యుత్ సరఫరా సమస్య పరిష్కరించాలని ఆదేశం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో పూర్తి స్థాయిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు.
విద్యార్థులందరిలో పోటీ తత్వం ఉండాలన్నారు. పరీక్షల ఫలితాలు మెరుగుపడేలా అందరూ బాగా చదువుకోవాలన్నారు. ఏపీ మోడల్ స్కూల్లో మంచి భవనాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులంతా ఉపయోగించుకోవాలని, విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారులి లిభోజనం నాణ్యతగా ఉండాలని సూచించారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణి సుస్మిత, జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజ్ డిఎల్డివో శంకర్, మండల స్పెషలాఫీసర్ నీలమయ్య, తహసీల్దార్ ఫణికుమార్, ఎంఈఓలు వాణిదేవి శ్రీధర్, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గాయత్రి, జెడ్పిటిసి మంజునాథ్ పాల్గొన్నారు.

జాగ్రత్తగా ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించాలి ..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, ఫస్ట్ లెవెల్ చెకింగ్ సూపర్వైజర్ రవీంద్ర, డీపీఓ ప్రభాకర్‌రావు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లబ్ధిదారుల నుంచి వసూళ్లు ఆపండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: జగనన్న గృహాల పేరుతో థర్డ్ ఆప్షన్ కింద గృహ నిర్మాణం కొరకు లబ్ధిదారుల వద్ద నుండి 35 వేల రూపాయల అక్రమ వసూలను ఆపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారము తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎన్నికల ఉప తాసిల్దార్ నాగేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రతి పేద వాడికి ఇంటి స్థలాలు కేటాయించింది. అందులో ఇంటి స్థలాలు తీసుకున్న లబ్ధిదారులు వారే నిర్మించుకుంటే లక్ష 80 వేలు మంజూరు చేసింది. థర్డ్ ఆప్షన్ కింద ప్రభుత్వమే జగనన్న గృహాల పేరుతో గృహాలు నిర్మించి ఇచ్చే విధంగా ఒక ప్రైవేట్ కంపెనీకి అప్పచెప్పింది. కానీ ప్రైవేట్ కంపెనీ వారు ప్రతి పేదవాని వద్ద నుండి 35 వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారు. గతంలోనే సిపిఐ పార్టీ పట్టణ వాసులకు రెండు సెంట్లు, గ్రామీణులకు మూడు సెంటు స్థలం ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్ చేసింది. ప్రభుత్వం మాత్రం పట్టణవాసులకు ఒక సెంటు గ్రామీణులకు ఒకటిన్నర సెంటు పంపిణీ చేసింది... ఇలా చాలీచాలని స్థలం ఇచ్చి మరలా థర్డ్ ఆప్షన్ కింద ప్రతి లబ్ధిదారుల వద్ద నుండి రూ.35 వేలు అక్రమంగా వసూలు చేస్తున్నారు. పేదవారిని పీడించడం జగనన్న ప్రభుత్వంకు సమంజసమేనా అని విమర్శించారు. లబ్ధిదారుల వద్ద నుండి అక్రమ వసూలను ఆపాలని లేనిపక్షంలో పేద వారిని కలుపుకొని తాసిల్దార్, కలెక్టర్ వద్ద ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లండి

మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నింటినీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో వజ్రకరూరు విడవనకల్లు మండలానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 10 వరకు ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు మళ్ళీ కావాలి అనే కార్యక్రమం ప్రారంభం అవుతున్న దృష్ట్యా పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ఈ కార్యక్రమం ఎలా చేపట్టాలో సూచించారు. గ్రామాల్లో క్యాంపెయిన్ చేపట్టిన సమయంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో గడప గడపలో ప్రజలకు జరిగిన మేలును వివరించాలన్నారు. పేద వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తున్నారు. వసతిదీవెన, అమ్మ ఒడి, ఆసరా, చేయూత, రైతుభరోసా, పింఛన్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు నిరంతరాయంగా అందిస్తూ సంక్షేమ సారథిగా నిలిచారని చెప్పారు. సీఎం జగనన్న పారదర్శక పాలనలో అర్హతే ప్రామాణికంగా పథకాలు వర్తింపజేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గడప గడపకూ తీసుకెళ్లి జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించాలన్నారు. 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయని, ప్రతిఒక్కరూ సైనికుల్లా పని చేసి పార్టీని గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మీరు దొంగలు కాబట్టే పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నారు

- బాబు నిజాయతీ నిరూపించుకునేందుకు క్యాష్ పిటీషన్ వేశారు ..

- మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర- రాప్తాడు: రాష్ట్రంలో దొంగలు ఎవరో దోపిడీ దారులు ఎవరో ప్రజలందరికీ తెలుసునని, మీరు దొంగలు కాబట్టే పదేళ్లుగా బెయిల్ పై ఉన్నారని... చంద్రబాబు తన నిజాయతీ నిరూపించు నేందుకు క్వాష్ పిటీషన్ వేశారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్ట్ తరువాత నియోజకవర్గంలో చేపట్టాల్సిన అంశాలపై గురువారం నగరంలోని తన నివాసంలో టీడీపీ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. చంద్రబాబు అరెస్ట్ తరువాత మనపై మరింత బాధ్యత పెరిగిందని.. ఆయన అక్రమ అరెస్ట్ గురించి ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కూడా విస్తృతంగా చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కుటుంబ సాధికార సారథులను నియమించాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్, కుటుంబ సాధికార సారథుల నియమాకాలు, టెలిగ్రామ్ బాట్ లాగిన్స్ గురించి ముందుకెళ్లే విధానంపై ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ఇంటింటికీ ప్రచారం చేస్తూ.. అలాగే టీడీపీ ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇదే అదునుగా భావించి వైసీపీ నాయకులు ఓటరు జాబితాలో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని... అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం మనపై ఉందన్నారు. నిజం గెలవాలని నారా భువనేశ్వరి ప్రజల్లోకి వెళ్తుంటే వైసీపీ నాయకులు వ్యంగ్యాస్త్రాలతో విమర్శలు చేయడం దుర్మార్గమని... వైసీపీ నాయకులు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి తాత్కాలికంగా నిజానికి సంకెళ్లు వేయవచ్చు కానీ.. అంతిమ నిజం ఆ సంకెళ్లను తెంచుకుంటుందన్నారు.

డ్రైవర్లు క్లీనర్ల కుటుంబాలకు భరోసా కల్పించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: డ్రైవర్లు క్లీనర్ల కుటుంబాలకు పాలక ప్రభుత్వాలు భరోసా కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి అనుబంధం డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ గౌరవాధ్యక్షుడు నారాయణ స్వామి మాట్లాడుతూ విధినిర్వహణలో తీవ్ర గాయాలపాలై అవయవాలు కోల్పోయినా, ఆయుష్షు తీరి మరణించిన కార్మికులకు ప్రభుత్వాల నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందడంలేదని అసహనం వ్యక్తం చేశారు. డ్రైవర్లు,క్లీనర్లకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. సొంత ఇల్లు లేని రవాణా కార్మికులు అనేక మంది ఉన్నారని వారికి ఇళ్ళ నేవేశ స్థలాలు కేటాయించి పక్కా ఇళ్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించా లన్నారు.

కార్యక్రమంలో కృష్ణుడు, వెంకటేశులు, మురళి, రఘు, చలపతి పాల్గొన్నారు.

8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈనెల 8వ తేదీన చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి,యువజన నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఉరవకొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు,ధనరాజ్ ఆర్ఎస్‌యు నాయకులు భీమేష్,ఎస్ జెఎస్ఎఫ్ నాయకులు స్వర్ణ సాగర్ మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగా లతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంద్‌కు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి చిరంజీవి, జిల్లా కార్యవర్గ సభ్యులు చందు, నాయకులు హరుణ్ రషీద్ లెనిన్, లోకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, హిరణ్య సురేష్ పాల్గొన్నారు.

తప్పనిసరిగా స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలి

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో : కలెక్టర్

విశాలాంధ్ర-శెట్టూరు: యాటకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం తనిఖీ చేసిన కలెక్టర్ ఎం, గౌతమి శిబిరాల్లో తప్పనిసరిగా స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఈరోజు 14 జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహించామని, ఆరోగ్య సురక్ష క్యాంపు లను సద్వినియోగం చేసుకొని ప్రతిఒక్కరూ వైద్య సేవలు పొందాలనే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లను ఎందుకు నియమించలేదని డిఎంహెచ్ఓని ప్రశ్నించారు. సురక్ష శిబిరాలలో తప్పనిసరిగా స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని, ముందురోజే డాక్టర్లు అందరితో టెలి కాన్ఫరెన్స్ పెట్టుకుని శిబిరాలకు అనుగుణంగా స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత పిహెచ్సి ల నుంచే కాకుండా ఎంపానల్ ఆస్పత్రుల నుంచి కూడా స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించేలా చూడాలన్నారు. అన్ని రకాల వైద్య సేవలు అందించేలా డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపుల నుంచి రోగులని ఏ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు అనే విషయమై డేటా ట్రాక్ చేయాలన్నారు. వాలంటీర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికి సర్వే వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరి ఫోన్లో ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాణి సుస్మిత, డిఎంహెచ్ఓ డా.ఈ బి.దేవి, డిఎల్డివో శంకర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.సుజాత, మండల స్పెషలాఫీసర్ నీలమయ్య, తహసీల్దార్ ఫణికుమార్, ఇంచార్జ్ ఎంపిడిఓ రఘురామరావు, జడ్పిటిసి మంజునాథ, సర్పంచ్ ఈరన్న, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు: గ్రామీణ ప్రాంతాల్లో పేదలను రక్షించడానికి ఉపాధి హామీ పనులను వెంటనే చేపట్టాలని, వలసల నుండి రక్షించాలని గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు లోని సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. బండారు శివ, సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీళ్ల పాల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఉపాధి హామీ పథకం నకు ప్రత్యేక నిధులు

కేటాయించాలని పేర్కొన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు వేతనం రూ.600లు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలు పేదలకు నెలకు రూ.10 వేలు కరువు పెన్షన్‌తో పాటు 35 కిలోల బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను ఉచితంగా అందించాలని, పేద విద్యార్థుల అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని,కరెంటు చార్జీల బకాయిలు రద్దు చేయాలని, పంట నష్ట పరిహారం అందించాలన్నారు.

క్రీడాకారులు అభినందించిన డీఈఓ

విశాలాంధ్ర-శెట్టూరు: ఇటీవల రాష్ట్రస్థాయి క్రీడాకాలకు ఎంపికైన శెట్టూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను గురువారం ప్రధానోపాధ్యాయుడు ఫిరోజ్ ఖాన్, పిటి ఎర్రిస్వామి, డీఈఓ నాగరాజు అభినందించారు. గురువారం పాఠశాలను సందర్శించిన డీఈఓ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. పిల్లలతో మమేకమై పిల్లలు ఒక వర్క్ బుక్స్‌ని చూడడం వారి నైపుణ్యతను వెలికి తీయాలని, 100% ప్రతిఒక్కరూ పాస్‌కావాలని ఉపాధ్యాయులను ఆదేశించాడు. పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం, క్రమశిక్షణ, పాఠశాల నిర్వహణ చాలా బాగుందని ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీధర్ వాణి దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫిరోజ్ ఖాన్, దివాకర్ రెడ్డి, రవి కిరణ్, పిటి ఎర్రిస్వామి పాల్గొన్నారు.

పంటల నమోదు ముసాయిదా జాబితా ప్రదర్శన..

విశాలాంధ్ర-రాప్తాడు: ఖరీఫ్-2023వ సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులు సాగు చేసిన ఈ-క్రాప్ నమోదు ముసాయిదా జాబితాను రైతులు తనిఖీ కోసం గ్రామ సచివాలయాల ఎదుట ప్రదర్శించామని వ్యవసాయ అధికారి శేఖర్ రెడ్డి గురువారం సాయంత్రం తెలిపారు. ఈనెల 29వ తేదీ వరకు అందుబాటులో ఉంచుతామని ఎవరైనా రైతులు ఈ ముసాయిదా జాబితాలో ఏమైనా తప్పులు, అభ్యంతరాలు ఉన్నా సంబంధిత ఆర్బికే అధికారికి తెలియజేయాలన్నారు. ప్రతి రైతు జాబితాలో తమ పేరు నమోదు అయ్యిందో, లేదో చూసుకోవాలని కోరారు. ఈక్రాప్ నమోదులో ఏవైనా తప్పులు ఉంటే అభ్యంతరాలను సంబంధిత అధికారులకు 29వ తేదీ లోపల తెలియజేస్తే తగు పరిష్కారం చూపుతామన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-యాడికి : రాయలచెరువు గ్రామంలో భీమేష్ కాంప్లెక్స్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది అని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి గురువారం తెలిపారు. 60 మందికి పరీక్షలు నిర్వహించి 34 మందిని ఆపరేషన్ కోసం బెంగళూరు శంకర కంటి ఆసుపత్రికి పంపించారన్నారు. ముందుగా మొదటి విడత ఆపరేషన్ చేయించుకున్న 70 మందికి పరీక్ష చేసి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో లయన్స్ ప్రెసిడెంట్ రవికుమార్ రెడ్డి, లయన్స్ సభ్యులు భీమలింగప్ప, రీజియన్ చెర్మెన్ సత్య నారాయణ, రవిప్రసాద్, ఇస్మాయిల్,కులశేఖర్,సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు లాంఛనాలతో అంత్యక్రియలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనారోగ్యంతో మృతి చెందిన కళ్యాణదుర్గం కానిస్టేబుల్ సురేష్ మృతదేహానికి గురువారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామానికి చెందిన సురేష్ 2009లో పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా చేరారు. రొద్దం, ఎన్పీకుంట, పోతుకుంట, కనగానపల్లి పోలీసుస్టేషన్లలో పని చేశాడు. అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి చనిపోయాడు. ఈయనకు భార్య సుజాత కొడుకు, కూతురు ఉన్నారు. గోళ్లలో జరిగిన అంత్యక్రియల్లో కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, కళ్యాణదుర్గం సి.ఐ హరినాథ్, ఎస్సైలు సుధాకర్, నాగ మధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకేత్రిలోకనాథ్, సుధాకర్‌రెడ్డి, హరినాథ్ పాల్గొన్నారు.

రైతులు, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలతో విలవిల్లాడుతున్నారని సిపిఐ తాలూకా కార్యదర్శి ఎం.నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని 74 ఉడగోళం సచివాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులతో కలిసి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఉపాది పనులు కలిపించాలని, నెలకు రూ.10 వేల కరువు పెన్షన్‌తో పాటు నెలనెలా 35 కేజీల బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని, పేద విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, పేదల ఇళ్లకు వస్తున్న కరెంట్ బిల్లులు బకాయిలను రద్దు చేయాలని, అన్ని రకాల బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, పశువులకు మేత ఉచితంగా అందించాల నారు. కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి, ఏపీ రైతు సంఘం తిప్పేస్వామి, రైతు సంఘం అధ్యక్షులు నరసింహులు, సిపిఐ సహాయ కార్యదర్శి గురుస్వామి, వ్య.కా.సం నాగరాజు, శ్రీనివాసులు, అంజి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 27, అక్టోబర్ 2023

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తాం

తక్షణ సాయం కింద రూ.10 వేలు అందించిన ఎమ్మెల్యే మాల గుండ్ల

ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-గోరంట్ల: కర్ణాటక చిక్బల్లాపూర్ వద్ద జరిగిన సిమెంట్ ట్యాంకర్ ను టాటా సుమో ఢీకొన్న ప్రమాదంలో 13 మంది మృతి చెందడం పట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకరనారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, సంఘటన తెలిసిన వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం చిక్బలాపురం ప్రభుత్వ ఆసుపత్రిని చేరుకొని ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు, అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాద సంఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృశ్యం తీసుకెళ్లి మృతుల కుటుంబాలకు త్వరితగతిన ఎక్స్ గ్రేషియా చెల్లించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు, అదేవిధంగా మృతుల కుటుంబాలకు తక్షణ సాయం కింద పదివేల చొప్పున అంత్యక్రియలకు అందజేశారు, కూలీ పనులకు వెళ్తూ కర్ణాటక రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తనను కలచి వేసిందనీ విచారణ వ్యక్తం చేశారు, అదేవిధంగా ఇలా వాహనాలలో ప్రయాణికులను పరిమితికి మించి తరలించడం రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం పట్ల ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకర మన్నారు, పోలీసులు కూడా కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులకు ఆదేశించడం జరుగుతుందన్నారు, ఇక ముందుకు ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు, తహసిల్దార్ రంగనాయకులు,గోరంట్ల సీఐ సుబ్బరాయుడు, సర్పంచ్ సరోజ నాగే నాయక్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, వానవోలు ఉపసర్పంచ్ బుల్లెట్ బాబు, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, మాజీ టౌన్ కన్వీనర్ మేదర శంకర, పెనుకొండ జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, చైర్మన్ ఉమర్ ఫారూఖ్‌ఖాన్, కొండల రాయుడు, వైశాలి జయశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

చిక్కబళ్లాపూర్ రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వేమయ్య

విశాలాంధ్ర-కదిరి: కర్ణాటక రాష్ట్రం, చిక్ బళ్లాపూర్ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంపై శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో 13 మంది కూలీలు అకాల మృత్యువాత పడటం దురదృష్ట కరమని విచారం వ్యక్తం చేశారు.ప్రమాదానికి గల కారణాలు, వారు ఏపి ప్రాంతాలకు చెందిన వారని ఆరా తీశారు. చనిపోయిన వారంతా వలస కూలీలే కావడం బాధా కరమన్నారు.మృతుల ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: కర్ణాటక చిక్బల్లాపురం వద్ద ప్రమాదంలో చనిపోయిన బాధితులకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమాయ్య యాదవ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ పొట్టకూటి కోసం బెంగళూరు ప్రాంతానికి పని కోసం వలస వెళుతున్న సత్య సాయి జిల్లా ప్రాంతానికి చెందిన కర్ణాటక చిక్బలాపురం వద్ద ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్య సాయి జిల్లాలో ఉపాధి లేక ఇలా వలసలు వెళ్తున్న వారు చాలామంది ఉన్నారని ప్రభుత్వం వలసలు పోకుండా ఉండడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

మెప్మా అర్బన్ మార్కెటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని అంబేద్కర్ సర్కిల్ నందు శుక్రవారం మెప్మా అర్బన్ మార్కెటింగ్ ను నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ చేతుల మీదుగా ప్రారంభించారు, మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు వాసుదేవ రెడ్డి, రవి, నబి రసూల్, మహిళా సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కెపిటి వీధిలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా ముగిశాయి. ప్రతిరోజు వాసవి మాతకు ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాభిషేకం, హెూమాలు నిర్వహించారు. 12వ రోజు గురువారం అమ్మవారికి అర్చకులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో అభిషేకం, సంప్రోక్షణ చేశారు. పూజ సేవ కర్తలుగా శ్రీ వాసవి మహిళా మండలి వ్యవహరించారు. కోలాటం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్, ప్రధాన కార్యదర్శి కాకుమాని విద్యాసాగర్, కోశాధికారి ఓ.వి. ప్రసాద్, కలవల రాంకుమార్, ఆలయ చైర్మన్ తబ్బూల తిమ్మయ్య (కన్నయ్య), ఆలయకమిటీ ఉపాధ్యక్షులు, మున్సి పల్ కోఆప్షన్ నెంబర్ భూశెట్టి రామకృష్ణ, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పోలమడ రూప రాగిణి పాల్గొన్నారు.

అయోడిన్ వాడకంపై పోటీ పరీక్షల

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేజీబీవి కళాశాలలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలపై విద్యార్థులకు పోటీ పరీక్షలను నిర్వహించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాజా ఆకుకూరలు, ఐడ్ ఉప్పును తింటే చురుకుగా ఉంటారని, మానసికంగా, శారీరకంగా, పెరుగుదల ఉంటుందని తెలిపారు. చదువులో కూడా వయసుకు తగ్గ ప్రతిబ కనపరుస్తారని తెలిపారు. గర్భిణులు అయోడిన్ ఉప్పు వాడటం వలన శిశువు మెదడు, ఎముకలు పెరుగుదల క్రమంగా ఉంటుందన్నారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ గనిపరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎల్ సాల్మన్, ఆర్‌బిఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్లు పుష్పలత, కళాశాల ప్రిన్సిపాల్ మీనా, సిహెచ్ఓ కళావతి, పర్యవేక్షకులు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ పరిధిలోని నేసేపేట పొట్లమ్మ గుడి వెనుక భాగమున గల టీ స్టాల్ వల్ల దాడి చేసి కర్ణాటక మద్యం బాటిల్ సింగం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఐ మహ చేసి దేవానంద్ నుండి 116 కర్ణాటక మద్యం ప్యాకెట్స్ 41 కర్ణాటక ఫుల్ బ్యాక్గ్రౌండ్ స్వాధీనం తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పట్టణంలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించిన, రవాణా చేసిన, నిల్వ ఉంచిన, గంజాయి అమ్మిన, మట్కా, పేకాట ఆడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై సెల్ నెంబర్ 9440796831 సమాచారం అందించాలని తెలిపారు.

ఆర్టీసీ ద్వారా డోర్ డెలివరీ

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్టీసీ ద్వారా డోర్ డెలివరీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ఆర్టీసీ ఆదాయానికి తోడ్పడాలని డిపో మేనేజర్ మోతిలాల్ తెలిపారు. గురువారం ఆర్టిసి సిబ్బందికి కార్గో సిబ్బందికిగేట్ మీటింగ్ నిర్వహించారు. ఆర్టీసీ ద్వారా రాష్ట్రంలో 84 పట్టణాలలో కార్గో డోర్ డెలివరీ ఉంటుందని, పట్టణ ప్రజలు సరుకులను ఆర్టీసీ ద్వారా తెప్పించుకొని తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ వెంకటేశులు, ఆఫీసు సూపరిటెండెంట్ ప్రేమ్ కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి, జిఎస్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పెనుగొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలానికి చెందిన 13 మంది వలస కూలీలు కర్ణాటక రాష్ట్రంలో చిక్బల్లాపూర్ సమీపంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, అందరికీ తన సంతాపం తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన13 మందికి ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ప్రకటించి తక్షణమే రూ.5 లక్షలు ఇవ్వాలని, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి వైద్యం అందించాలని కోరారు.

వాల్మీకి బోయల డిమాండ్లు నెరవేర్చాలి

విశాలాంధ్ర-ధర్మవరం: వాల్మీకి బోయ సామాజిక వర్గ డిమాండ్లను ముఖ్యమంత్రి తప్పనిసరిగా నెరవేర్చాలని గోట్లురు చంద్ర పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి..వాల్మీకి జయంతి రోజున రాష్ట్రస్థాయి వేడుకలతో ఓటు బ్యాంకు రాజకీయాలకు జీవం వస్తున్నారని తెలిపారు. వాల్మీకులకు ఏమి న్యాయం జరిగిందని? రాష్ట్రస్థాయి వాల్మీకి మహర్షి జయంతి ఉత్సావాల్లో పాల్గొనాలి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచ్చిన మాటప్రకారం వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ అంశాన్ని కేంద్రంతో మాట్లాడి పరిష్కరించారా? కార్పొరేషన్ ద్వారా నిధులిచ్చి పేదవాల్మీకులకు ఏవైనా లోన్లు ఇచ్చారా? వాల్మీకి మహర్షి జయంతిని సెలవు దినంగా ప్రకటించారా? రాష్ట్ర రాజధానిలో వాల్మీకి మహర్షి విగ్రహంతో పాటు వాల్మీకి భవన్‌ను నిర్మించారా? వాల్మీకి ప్రతినిధులతో మాట్లాడేందుకు సీఎం గారికి తీరిక లేదా? వాల్మీకులకు జనాభా ప్రాతిపదిక ద్వారానే పదవులు వచ్చాయి కానీ, వాల్మీకి జాతి పేద బిడ్డలకు వనగూరే ప్రయోజనం శూన్యం అన్నారు. వాల్మీకి బిడ్డల్లారా ! మీ మీ గ్రామాల్లో ఐక్యతతో వాల్మీకి జయంతిని జరుపుకుని, ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనకుండా నిరసన తెలపాలని పిలుపునిచ్చారు.

వివాహానికి ఆర్థిక సహాయం



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఓ నిరుపేద కుటుంబంలోని కుమార్తె వివాహానికి కొరకు మత పెద్దలు అంజుమాన్ కమిటీ అధ్యక్షులు స్టార్ ఖలీల్ చేతుల మీదుగా రూ.58 వేల ఆ పేద కుటుంబానికి నగదును అందజేశారు. హజరత్ టిప్పు సుల్తాన్ (రహ) టీమ్ వారితో కలిసి బంగారు షాపులు యజమానులతోనూ మత పెద్దలతోనూ స్టార్ ఖలీల్ ఫోనులో మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఈ వివాహానికి సహకరించిన స్టార్ ఖలీల్‌కు, సేక్షావలి, టిప్పు సుల్తాన్ టీముకు, జేపీసీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బారన్ సాబ్, డాక్టర్ జ్యోతి తెలిపారు. మీర్జాపురం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేశారు. డాక్టర్లు సిబ్బంది ఉదయం నుండి సాయంకాలం వరకు 14 రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కంటి పరీక్షలు బీపీ, షుగర్, సాధారణ జబ్బులకు చికిత్సలు నిర్వహించారు.

పేదోళ్ల గుడిసెల్లో పచ్చతోరణం

విశాలాంధ్ర-చిలుమత్తూరు: మండలంలో కొడికొండ చెక్‌పోస్ట్ సర్వేనెంబర్ 805 కోడూరు రెవెన్యూ పొలం జగనన్న లేఅవుట్ లో పేదలు వేసుకున్న గుడిసెల వద్ద "పచ్చతోరణం" పేరిట మొక్కల నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 805 లో జగనన్న లేఅవుట్ వేసిన అదికారులు అభివృద్ధి కార్యాక్రమాలలో బాగంగా జగనన్న పచ్చతోరణం పేరిట మొక్కలు నాటల్సి ఉన్న ఆ పనిని చేపట్టలేదని అన్నారు. అందుకని ఇంటి స్థలాల సాదన కమిటి తీర్మాణం మేరకు ప్రతి గుడిసె వద్ద మొక్కలను నాటడం జరిగిందని అన్నారు. అదికారులు చొరవ చూపి తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి పంపిణి చేయాలని అన్నారు. త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరతగితన పట్టాలు ఇస్తారని కలెక్టర్ పై తమకు విశ్వసం నమ్మకం ఉందని అన్నారు. గుడిసెలు వేసుకున్న జగనన్న లేఅవుట్ లో పట్టాలు ఇస్తే అది పేదలకు మంచి ఆస్తి ఆసరా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, అధ్యక్షుడు లక్ష్మినారా యణ, రామచంద్ర, చందు, సదాశివరెడ్డి, రహంతుల్లా, రియాజ్, శివ, మణి పాల్గొన్నారు.

నియంతపై పోరాటం, బాబుతో తోడుగా

విశాలాంధ-పుట్టపర్తి: ఒక నియంతలపై పోరాటం చేస్తున్నామని బాబుతో నేను" బాబుకు తోడుగా ఉంటామని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం చంద్రబాబు అక్రమ అరెస్టు చేశారన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిచి నిజం ప్రజలు నిరూపిస్తారు అన్నారు. కార్యక్రమంలో ఐటీడిపి నియో జకవర్గ అధ్యక్షులు జయప్రకాష్,మైనార్టీ నాయకులు సయ్యద్ భాష, టీడీపీ నాయకులు హరినాథ్ చౌదరి,యువత బీసీ నాయకులు మల్లికార్జున, నాలుగో వార్డ్ ఇంచార్జి భీమినేని కిష్టప్ప, రమణ, నాగరాజు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర-అగలి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆర్ డి టి భవనంలో శుక్రవారం ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యాబృందం చే ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. కంటి సమస్య వున్నా ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డుతోపాటు రెండు పాస్ ఫొటోలు తీసుకొని రావాలని కోరారు. ఆపరేషన్ అవసరం వున్న వారికి శంకర ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించి తిరిగి అగళికి చేర్చడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సందడి వాతావరణంలో కాంగ్రెస్ ముందడుగు

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తేనే భవిష్యత్తు

ప్రజలకు అవగాహన కల్పించిన మాజీ ఎమ్మెల్యే సుధాకర్

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల ఆశీస్సుల కోసం ముందడుగు కార్యక్రమాన్ని 4వ రోజు గురువారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఆధ్వర్యంలో మడకశిర మండలంలోని బుల్లసముద్రం,చిత్రం, గ్రామపంచాయతీ లోను కంటిపురం బి.రాయపురం,అయ్యవారిపల్లి దేవానపళ్ళం, గ్రామాలలో, ప్రజల ఆశీస్సు కోసం కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమం లొ సందడి వాతావరణం కనిపిస్తుందని పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రస్తుత మడకశిర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కాంగ్రెస్ ముందడుగు కోసం ప్రజల ఆశీస్సులు కావాలని కార్యక్రమంలో సందడి వాతావరణం కనిపించిందని ఈ క్రమంలో ప్రజల నుండి సానుకూలంగా అనూహ్య స్పందన లభిస్తుందని అలాగే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజలే ముందుకు వస్తున్నారని అభివృద్ధి అనే మాట కనిపించడం లేదని ప్రజలు మన దగ్గరికి వచ్చి తెలుపుతున్నారని సిమెంట్ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ కిరణాలు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామని.అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేసిందని ఈరోజు కాంగ్రెస్ పార్టీ వల్లే మన ప్రాంతం అభివృద్ధి చెందిందని త్వరలోనే పూర్తిస్థాయిలో పెద్దలు మాజీ మంత్రివర్యులు సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరా రెడ్డి ప్రతి గ్రామాన్ని సందర్శిస్తా రని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు మండల అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ ను గెలిపించాలని ప్రజల ఆశీస్సుల కోసం కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో,బుల్ల సముద్రం,చిత్రం, పంచాయతీల కాంగ్రెస్ స్థానిక నాయకులు ప్రభాకర్, లక్ష్మి కాంత్, పుట్టరంగప్ప,గంగప్ప, వెంకటరామప్ప, శ్రీరామప్ప, సన్న నింగప్ప, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుడిబండ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వరదరాజు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండల సచివాలయ కన్వీనర్ 1 గా మహేంద్ర

విశాలాంధ్ర - అగళి : అగళి మండలం సచివాలయ కన్వీనర్ 1 గా మహేంద్ర కన్వీనర్ 2 గా శివన్న లను పార్టీ అధిష్టానం నియమించింది. సచివాలయ మండల కన్వీనర్ గా ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మండల వైఎస్ఆర్ సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మహేంద్ర...అగళి మండలం సచివాలయ కన్వీనర్ 1గా ఎంపిక చేసిన మహీంద్రా గురువారం ఎమ్మెల్యే తిప్పేస్వామిని మడకశిర తాలూకా ఇన్చార్జి పోకుల అశోక్ కుమార్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు చంద్రప్ప, కోఆప్షన్ సభ్యులు నాసిర్ సాబ్, సర్పంచులు కృష్ణప్ప, రంగప్ప, హనుమంత రాయప్ప, ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్ రాజ్, గంటా నాగరాజ్, గోవిందప్ప, లింగరాజు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం...

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల క్రిష్టప్ప

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిసర ప్రాంతాలను చెందిన కూలీలు, మృతులంతా గోరంట్ల పరిసర ప్రాంతాలకు చెందినవారు కావడం చాలా బాధాకరం అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల క్రిష్టప్ప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ లు విచారం వ్యక్తం చేశారు. వీరంతా దసరా పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వచ్చి దసరా పండగను సంతోషంగా జరుపుకొని తిరిగి జీవనోపాధి కోసం వలస వెళుతుండగా ఈ దుర్ఘటన జరగడం చాలా బాధాకరం మృత్యులందరికీ ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అదేవిధంగా చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. వాహనదారులు కూడా ఇష్టారాజ్యంగా డబ్బుల కోసం ప్రయాణికులను నిబంధనలకు విరుద్ధంగా ఎక్కించి ఇలా ప్రాణాలు తీయడం బాధాకరమని ఇలాంటి సంఘటన పునరావతం కాకుండా పోలీసులు ఆర్టిఏ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

7 నుంచి ఎమ్మార్పీఎస్ పాదయాత్ర

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో, ఎమ్మార్పీఎస్ స్తూపం వద్ద, మందకృష్ణ మాదిగ తలపెట్టిన పాదయాత్ర కరపత్రాలను, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కోటప్ప ఆధ్వర్యంలో విడుదల చేశారు. మందకృష్ణ మాదిగ తలపెట్టిన పాద యాత్ర అక్టోబర్ 7వ తేదీ నుంచి నవంబర్ 7వ తారీఖు వరకు జరుగు పాద యాత్రలో భాగంగా, మాదిగ హక్కుల సాధనకై మండల వ్యాప్తంగా ఉన్న, దళిత సోదరులు,దళిత నాయకులు, కార్యకర్తలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగులు, అగ్రకులాల్లోనే ప్రజాస్వామ్య వాదులు, అందరూ పాల్గొని దళితుల చైతన్యానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట: గ్రామీణ ప్రాంతాలలో ఉండే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా అందించాలని వైద్యాధికారిని ఆసియా పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

యువతలో దేశభక్తిని పెంపొందించాలి

ఎంఈఓ గోపాల్ నాయక్

విశాలాంధ్ర-ధర్మవరం: నా మట్టి నా దేశం ద్వారా యువతలో దేశభక్తిని పెంపొందించాలని ఎంఈఓ గోపాల్ నాయక్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్చార్జ్ శ్రీనివాసులు, సత్య కృపా కళాశాల కరస్పాండెంట్ పెద్దిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ సత్య కృపా డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం అనంతపురం యువ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మేరీ మట్టి మేర దేశ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎంఈవో గోపాల్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇంచార్జ్ జి.శ్రీనివాసులు, సత్యకృప కళాశాల కరస్పాండెంట్ పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున, యువమిత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మోహన్ రెడ్డి, సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసులు, సెక్రటరీ విష్ణువర్ధన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగారెడ్డి, పార్థసారథి పాల్గొన్నారు. ఎంఈవో గోపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రవేశపెట్టిన మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం ద్వారా మట్టికి నమస్కారం- వీరులకు వందనం పేరుతో గత మూడు నెలలుగా నా మట్టి నా భూమి అనే కార్యక్రమం ద్వారా ప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించి దేశ భక్తిని పెంచడం జరుగు తుంది అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి చెప్పిన ఐదు సూత్రాలను పాటించి భారత దేశాన్ని ప్రపంచంలో విశ్వగురువుగా నిలపడంలో కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే అమృత్ కళాష్ యాత్రలో భాగంగా ర్యాలీ నిర్వహించి, మట్టి, బియ్యాన్ని సేకరించారు. ఈ సేకరించిన కలశలను ఈ నెల ఆఖర్లో ఢిల్లీ లోని కర్తవ్య పత్ వద్ద నిర్వహించే అమృత్ యాత్రలో మన జిల్లా నుంచి దాదాపు 150 మంది యువత పాల్గొంటారు అని పేర్కొన్నారు. యువతకు ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను బహూకరించారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

- మాజీ మంత్రి పల్లెలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : కర్ణాటకలోని చిక్బల్లాపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సత్యసాయి జిల్లా గోరంట్ల, ఓ డి సి ,పుట్టపర్తి, కొత్తచెరువు ప్రాంతానికి చెందిన కూలీలు మృతి చెందారని, ఈ దుర్ఘటన చాలా బాధాకరమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు.వారి కుటుంబాల్లో ఈ సంఘటన పెను విషాదాన్ని నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ మృతులందరూ పేదలని పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాల్లో కూలిచేసుకుని బతికేందుకు వెళ్తూ ఈ దుర్ఘటనలో మృతి చెందారని అన్నారు. కొత్తచెరువు గోరంట్ల ఓ డి సి పుట్టపర్తి ప్రాంతాల నుంచి బెంగళూరుకు వెళ్తూ లారీని ఢీకొన్న ఘటనలో వీరందరూ కూడా మృతి చెందడం విచారకరమని అన్నారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని పల్లె అన్నారు. రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పల్లె డిమాండ్ చేశారు. మృతి చెందిన ఒక్కొక్కరికి పది లక్షల ఎక్స్‌గ్రేషియాను వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పొట్ట కుటికోసం కోసం వెళ్తూ కుటుంబ సభ్యులు మృతి చెందడంతో, ఆ కుటుంబాలకు ఉపాధి కోల్పోయినట్లు అయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కుటుంబాలు పెద్దదిక్కు కోల్పోయి అనాధలుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు.